

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

**ఉద్యమ కెరటం, తాండూర్:** మండలంలోని మాదారంఉ3 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సరూప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాదారం సర్పంచ్ కుసనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు జరిపించారు. అనంతరం టీచర్ మీనా సర్పంచ్ కుసనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, సీడీపీఓ స్వరూప, 9వ వార్డు సభ్యురాలు సౌమ్యలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా గ్రామ పంచాయతీ నుంచి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు



**ఉద్యమ కెరటం, జైనూర్:** వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, జైనూర్ విద్యుత్ శాఖ సాయికిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పవర్ హౌస్ కాలనీ, మోహింపుర, ఎస్సీ కాలనీలను సందర్శించి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో ప్రధాన రోడ్లకు ఇరువైపులా త్రీఫేస్ సౌకర్యంతో పాటు ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు స్థితుల వ్యవస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యుత్ సరఫరాలో అధిక లోడు పడకుండా అవసరం ఉన్నచోట్ల నూతన మినీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 20 వరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ రహీం, విద్యుత్ శాఖ ఎల్ఐ ప్రవీణ్, ఉద్యోగి ఇర్ఫాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్య మీది.. పరిష్కారం నాది



**ఉద్యమ కెరటం, జైనూర్:** మండలంలోని పానా పటార్ మిషన్ భగీరథ పైప్ లైన్లను మరమ్మతు చేయిస్తున్నా మని సర్పంచ్ తులసిశంకర్ అన్నా రు. ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చే భాద్యత నాది అని పేర్కొన్నారు. తెలంగా ణ తొలి ముఖ్యమంత్రి ఏర్పాటు మిషన్ భగీరథ నీళ్లు పానాపటార్ గ్రామపంచాయతిలో ప్రతి పల్లెకు పైప్ లైన్లలను రిపేర్ చేసి ప్రతి ఇంటికి నీళ్ళే ఇచ్చే భాద్యత నాది అన్నారు. పానాపటార్ గ్రామపంచా యతీ అభివృద్ధియే లక్ష్యమని, పల్లె, వాడ ఎక్కడ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొనివస్తే సమస్యకు పరి ష్కారం చూపుతానన్నారు. ఈ కార్యక్రమములో వివిధ గ్రామాల ప్రజలు, గ్రామపంచాయతీ కార్మికులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయాలి

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద విద్యార్థుల బ్యాంకు ఖాతాల ఆధార్ సీడింగ్, డీబీటీ యాక్టివేషన్ త్వరితగతిన చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు తమ కళాశాలల విద్యార్థుల బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలని, సంబంధిత బ్యాంక్ ఏఏఏ అజూఎఆ.శీతీస్త్ర.అఅ ద్వారా డీబీటీ కోసం ఫ్లాగ్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్ళు తమ కళాశాలలోని బీసీ, ఈబీసీ విద్యార్థులకు డీబీపీ యాక్టివేషన్ కోసం ఆధార్ నంబర్ ను వారి బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయాలని అన్నారు. తమ కళాశాలల నోటీస్ బోర్డ్ లో దశల వారీగా మార్గదర్శకాలు ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సీఎస్ఎస్ బడ్జెట్ కింద బీసీ, ఈబీసీ పోస్ట మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు, పంపిణీకి ఇది అత్యవసరమని వివరించారు.

# రాత్రి వేళల్లో హోటళ్లకు అనుమతివ్వండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు నిసార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరితకు వినతి పత్రం అందజేశారు. పీస్ కమిటీ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి, రంజాన్ మాసంలో రాత్రి వేళల్లో హోటళ్లు నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. అలాగే ఇఫ్తార్ సమయంలో వాహనాల తనిఖీల వల్ల ఉపవాస దీక్షాపరులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రార్థనల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ నిసార్ మాట్లాడుతూ.. పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. నాయకుల విన్నపం పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సోమవారం జిల్లా అధికారులతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ షబ్బీర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ జవిద్, హోటల్ యజమానుల సంఘం నాయకుడు సల్మాన్, ముఫాసిర్, అహ్మద్ పాల్గొన్నారు.





## పత్తి కొనుగోలు తేదీని పొడగించాలి

**ఉద్యమ కెరటం, తిర్యాణి:** సీసీఐ కొనుగోలు తేదీని పొడగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కున సురేష్ కోరారు. శుక్రవారం తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం సహకరించకపోవడంతో పత్తి దిగుబడి సరిగా రాలేదని, దీనికితోడు రైతులకు కూలీలు దొరకక పత్తి ఏరడం ఆలస్యమైందని పేర్కొన్నారు. రైతులు వెనుకబడి ఉన్నారని, సీసీఐ కేంద్రాలు కొనుగోలు ముగియడంతో రైతులు దళారులను, ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి తక్కువ రేటుకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. సీసీఐ కొనుగోలు చేస్తే కొంచమైనా అప్పులు తీరే పరిస్థితి ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల తేదీని పొడగించాలని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్రంగూడా సర్పంచ్ దేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకం గౌరయ్య, బుర్ర రమేష్, బొల్లం మల్లేష్, రైతులు పెట్టం రాయలింగు, దౌలత్ రావు, చిరంజీవి, కొర్వెత తుకారాం తదితరులు పాల్గొన్నారు.



## జూపల్లిని కలిసిన డీసీసీ చైర్మన్



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ శుక్రవారం మంత్రి క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ మున్సిపల్ విజయం అనంతరం కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ లో విజయం సాధించినందుకు గాను డీసీసీ అధ్యక్షుని మంత్రి జూపల్లి అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాలో మున్ముందు కూడా ఇలాంటి విజయాలు కైవసం చేసుకోవాలని, అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రపుళ్ చందర్ రెడ్డి, బోథ్ మార్కెట్ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, నేరడిగొండ మండల మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** జిల్లాలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలతో రైతులు మోసపోతున్నారని ఆదివాసి మండల సారమేడి కొడప శంకర్ అన్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సీసీఐ అధికారులు పత్తిని అనవసరంగా కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెట్టారని తెలిపారు. దీంతో దళారీ వ్యవస్థ బలపడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకువచ్చిన పత్తి పంటలో చెత్త ఇతర సాంకేతిక కారణాలను చూపుతూ పత్తి వాహనాలను తిప్పి పంపడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా నేటితో పత్తి కొనుగోలు గడువు ముగుస్తుండడంతో రైతులు తమ పత్తి పంటను సీసీఐ కేంద్రాలకు వెళ్లిన వాహనాలు అధికారులు తిప్పి పంపగా అదే పత్తిని ప్రైవేట్ వ్యక్తులు ఏలా తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తమ పత్తి పంట బాగోలేదని చెబుతూ దళారులకు పత్తి విక్రయించిన తర్వాత అదే పంటను తిరిగి సీసీఐకి వారు అమ్ముతున్నారని విమర్శించారు. సరైన సమయానికి వర్షాలు రాక, మరోవైపు కూలీలు సమయానికి దొరకకపోవడంతో పంట తీయకపోయి సమయం పూర్తయిందని రైతులు ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని తేమ, ఇతర కారణాలు చెప్పి ఇబ్బందులు పెట్టకుండా పూర్తి స్థాయిలో పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.





## ఆత్మ చైర్మన్ ప్రమాణ స్వీకారం



**ఉద్యమ కెరటం, మావల:** ఆదిలాబాద్ బ్లాక్ ఆత్మ చైర్మన్‌గా గిమ్మ సంతోష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు ఆడే గజేందర్, కంది శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి, వ్యవసాయరంగ పురోగతికి ఆత్మ ముఖ్యమైన వేదికగా పనిచేయాలన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగం బలోపేతమైతేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నూతన కౌన్సిలర్లు, కార్య కర్తలు పాల్గొన్నారు.

